# Project AGE

## Adolescent Girl Education

Project Sponsored By Jayanthi Charitable Foundation, Executed by Padala Charitable Trust

# Index

- Covid – 19 Support
- Counselling Girls
- Distribution Events
- What Next?

# It's time for PLAN B

Covid – 19 Pandemic వలన అన్ని రంగాల లాగే విద్యారంగం కూడా వెనుకపడుతోంది అనేది వాస్తవం. ఈ విద్యాసంవత్సరాన్ని **"జీరో"** విద్యాసంవత్సరంగా ప్రతిపాదించే అవకాశాలు కూడా ఎక్కువగా కనపడుతున్నాయి. అందువలన, ప్రాజెక్ట్ ని కోవిడ్ కి ముందు ప్రతిపాదించిన విధంగా కాకుండా, పరిస్థితికి అనుగుణంగా మార్చుకుంటూ, ప్రాజెక్ట్ లక్ష్యాలలో ఎటువంటి రాజీ లేకుండా, అదే క్వాలిటీ తో నిర్వహించడానికి Plan B తో పూర్తిగా సంసిద్ధం అవుతూ ఉన్నాము

గత మూడు నెలలుగా, పిల్లల కోసం చేసిన కార్యక్రమాలు, మనుగడ సాధించిన అంశాలు ఈ రిపోర్ట్ లో పొందుపరచబడ్డాయి



ప్రపంచవ్యాప్తంగా మూతపడిన పాఠశాలలు

191 దేశాల్లో 150కోట్లమంది విద్యార్థులపై ప్రభావం

• డిజిటల్ ఎడ్యుకేషన్...సమస్యకు పరిష్కారం కాదు : నిపుణులు

కరోనా మహమ్మారి దెబ్బకు ప్రపంచవ్యాప్తంగా పాఠశాలలు మూతపడ్డాయి. ఎప్పుడు తెరుచుకుంటాయో తెలియని పరిస్థితి. మరోవైపు కరోనా వైరస్ వ్యాప్తి ఎక్కడా తగ్గటం లేదు. లాక్‌డౌన్ నేపథ్యంలో దాదాపు 191 దేశాల్లో పాఠశాలలు మూతపడ్డాయి. తరగతిగది బయట దిక్కుతోచని స్థితిలో 150కోట్లమంది విద్యార్థులు, 6.3కోట్లమంది టీచర్లు ఉన్నారు. ఇదిలాఉండగా...భారత్‌లో ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ 'డిజిటల్ క్లాస్‌రూమ్స్' 'ఆన్‌లైన్ క్లాసులు' మొదలెట్టేశాయి. ఇదెంతమాత్రమూ సరైంది కాదని, ఇలాంటి విధానాల్ని ప్రోత్సహిస్తే కోట్లాదిమంది విద్యార్థుల విద్యావకాశాలు దెబ్బతింటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

న్యూఢిల్లీ : కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా విద్యారంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. మనదేశంలో పాఠశాలలు ఎప్పుడు తెరుస్తారు? లాక్‌డౌన్ తర్వాత ఎలా ఉండబోతున్నాయి? అన్నవాటిపై విధానపరంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. తరగతి బోధనా? సిలబస్ తగ్గిస్తారా? విద్యార్థులను రెండు బ్యాచ్‌లుగా విడగొట్టడమా?...ఏ ...5లో



ఈ ఏడాది

బడికి బైబై!?

2020-21 'జీరో' విద్యా సంవత్సరమేనా?

ఎప్పటికి తగ్గుతుందో తెలియని కరోనా మహమ్మారి

స్కూళ్లు తెరిచినా పంపేందుకు తల్లిదండ్రుల విముఖత

అకడమిక్ క్యాలెండర్ రూపొందించని ప్రభుత్వాలు

కర్ణాటకలో ఇప్పటికే 'జీరో ఇయర్'గా ప్రకటన

యూజీసీ పరిశీలనలో సిలబస్, క్లాసుల కుదింపు!

సాధ్యాసాధ్యాలపై జాతీయ స్థాయిలో చర్చ

ఆన్‌లైన్ క్లాసులు ప్రత్యామ్నాయం కాదనే వాదన

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

## *Covid – 19 Support*



# Covid – 19 Support

ప్రాజెక్ట్ లోకి ఎంపిక కాబడిన కుటుంబాలు అన్ని ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలు, దాదాపుగా అన్ని కేవలం ఆ రోజు వచ్చిన కూలీ మీద కడుపు నింపుకునే కుటుంబాలు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత రేషన్ ఇస్తున్నప్పటికీ, ఇంట్లో కి కావలసిన మిగిలిన సరుకులు లేక మందుల ఖర్చులు భరించలేని పరిస్థితి ఉంది.

పూర్తి Lock down అమలులో ఉన్నప్పుడు, ఎక్కడికి పనిలోకి వెళ్ళే పరిస్థితి లేనపుడు, పిల్లల కుటుంబాల నుండి అత్యంత వెనుకబడిన, వెంటనే సహాయం అవసరమయిన కుటుంబాలను ఎంపిక చేసి, ఆ కుటుంబాలకు రు.1000/- చొప్పున బ్యాంకు ద్వారా వారి Account ల లోకి జమ చేయడం జరిగింది.

ఈ ఎంపిక ప్రక్రియ చేయడానికి సుమారుగా పడాల చారిటబుల్ ట్రస్ట్ టీం ప్రతీ విద్యార్థి తో , వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, పరిస్థితిని విశ్లేషించి, పూర్తిగా సహాయం అవసరమైన వారికే అందించేలా పూర్తి జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.

# Covid – 19 Support continued…

- వీర పావని నాన్న గారు ఆటో డ్రైవర్. పాపకు వచ్చిన అమ్మ ఒడి డబ్బులు కూడా ఖర్చు పని లేక కుటుంబ పోషణ కు ఖర్చు పెట్టడం జరిగింది. ప్రభుత్వం రేషన్ ఇస్తుంది కానీ ఇంట్లో ఖర్చు కు డబ్బులు లేని సమయం లో మా వివరాలు తెలుసుకుని మరీ మాకు సహాయం చేసారు – **R. Devi ( Veera Pavani Mother ) – Unduru.**
- నేను  వాన్ డ్రైవర్. Lock down వల్ల పని లేని సమయం లో మాకు సహాయం చేయడం చాలా ఆనందం గా ఉంది. – **Harsha Father – Unduru**
- నేను కార్పెంటర్ గా పని చేసుకుంటూ కుటుంబం ను పోషించుకునే వాణ్ని, కానీ ప్రస్తుతం Lock down వల్ల పని లేక ఇంట్లో ఇబ్బంది పడుతుంటే చివరికి అప్పు చేసి ఆ డబ్బులు కూడా అయిపోయిన తర్వాత ఏమి తోచని స్థితి లో మాకు బాంక్ ఖాతాలో డబ్బులు జమ చేయడం  చాలా గొప్ప విషయం. – **DV Subrahmanyam ( Chandra Kumari Father) Unduru.**
- నేను ఆటో ఫైనాన్స్ లో తెచ్చుకుని నడుపుకునే వాణ్ని ప్రస్తుతం Lock down వల్ల పని లేక సంపాదన లేక ఫైనాన్స్ ఎలా కట్టుకోవాలి అని బాధపడుతుంటే పిల్లలకే  కాకుండా మా పరిస్థితులను కూడా పట్టించుకోవడం నిజం మా అదృష్టం. మీరు చేసిన సహాయం ఎప్పటికి మరువలేము. – **J. Rambabu ( Kanaka Nageswari Father ) chandrampalem.**

# Covid – 19 Support continued…

- పిల్లలకు మాత్రమే కాకుండా వారి కుటుంబాలకు కూడా సహాయం చేస్తున్నారు, ఇది హర్షించదగిన విషయం – V. Venkata Reddy HM ZPHS Unduru.
- సరి అయిన సమయానికి సహాయం అందించడం గొప్ప విషయం ఆ పని మీరు చేస్తున్నారు – K. Surya Prakasharao – I/C HM ZPHS chandrampalem.
- మీ సంస్థ ద్వారా చేసే ప్రతీ పని పిల్లలకు చాల బాగా ఉపయోగపడుతుంది. మంచి పని చేస్తున్నారు. – P. John HM ZPHS Vetlapalem.
- మీరు చేస్తున్న మంచి పనులకు మా సహకారం ఎప్పుడూ ఉంటుంది, కావలసిన సహాయం కూడా చేయడానికి మేము ఉన్నాము – Govindha Rajulu HM ZPHS Madhavapatnam

Total Families Supported : 20
Total Amount Distributed : **20,000/-**

“

*Counselling Girls*



# Counselling Girls

- విద్యా సంస్థలు covid కారణంగా మూత పడటం వలన, విద్యార్థులందరూ ఇబ్బంది పడుతున్నారు, అయితే ముఖ్యంగా ఆడపిల్లల విషయానికి వస్తే, అది మరింత దారుణం అయిన ఇబ్బందులను తెచ్చిపెడుతోంది
- ఆడపిల్ల పుట్టడమే బరువు అనుకునే సమాజం లో, పేదరికం లో ఉండి, తల్లి తండ్రి లేకుండా వేరే వారి పై ఆధారపడే వారి పరిస్థితి లో ఈ ప్రాజెక్ట్ లో ఆడపిల్లలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- కుటుంబాల నుండి చదువు మానేయ్యమని, పనిలోకి వెళ్ళమనో, పెళ్లి చేసుకోమనో, లేక లైంగిక వేధింపులో ఇలా రకరకాల ముప్పులు, పిల్లల చుట్టూ అలముకొంటున్నాయి.
- అందువల్ల పిల్లల తో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ, వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ, ఏదయినా చిన్న ఇబ్బంది వచ్చినా మాకు తెలియపరచమని, వెంటనే వారికి సహాయ సహకారాలు అందిస్తాము అని తెలియపరుస్తున్నాము


THE ECONOMIC TIMES | Politics and Nation

Home | News | Podcast | Economy | Industry | Politics and Nation | Defence | Company | Internatio

Business News › News › Politics and Nation › Over 154 cr students hit by schools,colleges closure due to COVID-19; girls to be worst h

## Over 154 cr students hit by schools,colleges closure due to COVID-19; girls to be worst hit: UNSECO

*The six-point strategy suggested by UNESCO for the purpose includes leveraging teachers and communities, adopting appropriate distance learning practices, considering the digital divide, safeguarding vital services and engaging young people.*

PTI | Last Updated: Apr 22, 2020, 01.45 PM IST

NEW DELHI: Over 154 crore students are severely impacted by closure of educational institutions across the world amid the COVID-19 outbreak due to which girls will be the worst hit as it will lead to increased drop-out rates and further entrench gender gaps in education, UNESCO said.

Stefania Giannini, UNESCO's Assistant

# Counselling Girls continued…


- **Continuous Phone follow-ups:** ప్రతీ నెల ప్రాజెక్ట్ లో ఉన్న ఆడపిల్లలకు ఫోన్ చేసి వారి స్టేటస్ ను తెలుసుకోవడం తో పాటు, ఆరోగ్యం, పరిశుభ్రత, బాల్య వివాహాల పై అవగాహన కలిపించడం జరుగుతోంది


- **స్వేచ్ఛ ప్రాజెక్ట్ వర్క్:** ప్రాజెక్ట్ లో ఉన్న ఆడపిల్లందరి దగ్గర స్వేచ్ఛ చేతి ప్రతులు ఉన్నాయి. వాటిని మరొక్కసారి చదివి ,దానిలో ఉన్న కొన్ని ప్రాజెక్ట్ వర్క్ లను చేయాలని సూచనలు చేయాలనీ నిర్ణయం తీసుకోవడం జరిగింది


# Counselling Girls continued…

- **Express Menstruation Contest**

ప్రపంచ రుతుస్రావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, #Express Menstruation అనే online contest ని నిర్వహించడం జరిగింది. దీనిలో  ప్రాజెక్ట్ కి సంబందించిన ఆడపిల్లలందరినీ పాల్గొనవలసిందిగా ఒక్కక్కరికి ఫోన్ ద్వారా తెలియపరిచాము. అందులోనుండి కొంత మంది ముందుకు వచ్చి అద్భుతంగా వారి సృజనాత్మకతను కనపరిచారు. వీరందరికి participation certificates ఇవ్వబడినవి. ఈ Contest లో name your period (మీ పీరియడ్ కి మీరొక పేరు పెట్టుకోవడం, Design your dream bathroom (మీ బాత్రూం ని పరిశుభ్రంగా ఉండేలా బొమ్మ వేయడం) పోటీలు నిర్వహించాము









# Counselling Girls continued…

| S. No | Name of the student | School | Prize | Contest |
|---|---|---|---|---|
| 1. | S. Srujana | ZPHS Navara | Consolation | 2 Contests |
| 2 | K. Sireesha | ZPHS Vetlapalem | Consolation | 2 Contests |
| 3 | P. Sandhya Rani | ZPHS Unduru | Consolation | 2 Contests |
| 4 | G. Sravani | ZPHS Chandrampalem | Participation | 1 ( Name Your Period) Contest |
| 5 | P. Harsha | ZPHS Unduru | Participation | 2 Contests |
| 6 | J. Kanaka Nageswari | ZPHS Chandrampalem | Participation | 1 ( Design Your Dream Bathroom) |

“

*Distribution Events*



# Distribution

- రాష్ట్ర ప్రభుత్వం సూచించిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, పిల్లలకు మొదట విడత డిస్ట్రిబ్యూషన్ ను చేయడం జరిగింది.
- సానిటరీ ప్యాడ్స్ – 6 నెలలకు సరిపడా ప్యాకెట్లు
- ప్రోటీన్ పౌడర్ – క్రిందటి సంవత్సరం ఇవ్వవలసినవి ఉన్నాయి, Lock down వలన ఇవ్వలేకపోయాము. ఈ సంవత్సరం Nutrition Supplements మన ప్రాజెక్ట్ లో అమలు కాబటడం లేదు అనే విషయాన్ని పిల్లలకు తెలియపరచడం జరిగింది
- Face Mask Distribution: పిల్లలందరికీ Face Mask లను Lockdown కి ముందే ఇవ్వడం జరిగింది



# Distribution Event Continued…











# Feedbacks

**విద్యార్థుల ప్రతిస్పందనలు:**

- మమ్మల్ని ఇటువంటి సమయం లో కూడా Phone చేసి మాకు జాగ్రత్తలు చెప్తున్నారు, అంతే కాకుండా మాకు ఇటువంటి సమయం లో కూడా పంపిణీ చేయడం చాల ఆనందం గా ఉంది – G. Sravani – 10th class – ZPHS Chandrampalem.
- మీరు ఇక్కడకు వస్తారు ఇలా పంపిణీ చేస్తారు అనుకోలేదు చాలా ఆనందం గా ఉంది – A. V. Naga Lakshmi –10th class – ZPHS Navara

**తల్లితండ్రులు ప్రతిస్పందనలు:**

- మేము ఎంత జాగ్రత్త గా మా పిల్లలని చూసుకుంటామో , మీరు అంతకన్నా జాగ్రత్త గా మా పిల్లల్ని చూసుకుంటున్నారు – **జయశ్రీ అమ్మగారు – వేట్లపాలెం**

**ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు :**

- ప్రతీ ఒక్కరి దగ్గరి కి వెళ్లి వారి కోసం ఆలోచిస్తున్నారు , మీరు కూడా చాలా జాగ్రత్త గా ఉంటేనే ఇలా చాల మందికి సహాయం చేస్తారు, మీరు వారి కోసం చూపే శ్రద్ధ అభినందనీయం – **గోవింద రాజులు** – HM ZPHS **మాధవపట్నం.**
- పిల్లలను school కి రప్పించకుండా కొంచెం శ్రమ చేసి మరీ పిల్లలకు పంపిణి చాల బాగా చేసారు – **ఉమా మహేశ్వరీ** – HM ZPHS **పవర.**

# Challenges

- Schools అన్నీ మూత పడి ఉండటం తో కొన్ని చోట్ల పిల్లలు స్కూల్ దగ్గరకి రావడానికి ఇష్టపడలేదు. అందువల్ల కొంత మంది పిల్లల ఇళ్ళకి వెళ్లి distribute చేయడం జరిగింది. పూర్తి Safety measures తీసుకుని మా టీం అందరికి ఇవ్వవలసినవి అన్ని ఇచ్చి, జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేయడం తో పాటు, ఎటువంటి అవసరం ఉన్నా వారికి ఫోన్ చేయాలనీ సూచించడం జరిగింది
- ఫోన్ ద్వారా దాదాపుగా అందరి పిల్లలలతో మేము మాట్లడుతునప్పటికి, కొంత మంది తమ ఫోన్స్ కి Recharge చేయకపోవడం వలన incoming కాల్స్ పూర్తిగా నిలిపివేయడం జరిగింది. అందువల్ల కొంత మందితో మాట్లాడటం కష్టతరం అవుతోంది.

“

*What Next..?*



# What Next..?

- **Online సర్వే**: ప్రాజెక్ట్ స్వేచ్ఛ మరియు, సానిటరీ ప్యాడ్స్ వినియోగం పై పిల్లలకు గూగుల్ సర్వే  సాధ్యమయినంత వరకు ఆగష్టు 30 కల్లా పూర్తి చేయాలని  భావిస్తున్నాము
- **Online videos**: చాలా మంది విద్యార్థులకు WhatsApp అందుబాటులో ఉండటం వలన పిల్లలకు చెప్పాలనుకున్న classes ను  WhatsApp  ద్వారా పంపించాలనే ఆలోచనలో ఉన్నాము

# Sudden Death of Scholarship Recipient – Sk. Basheeramma



Name : Shaik Basheeramma.

Father Name : Alma Rambabu (Late)

Mother Name: Shaik Meerabhi.

Vaaradhi Student : 2016 to 2019 Batch

JCF: Scholarship Recipient 2019-20.

Contact no: 86884 46107.

# Sudden Death of Scholarship Recipient – Sk. Basheeramma

**Background:** Sk. Basheeramma 2016 వ సంవత్సరం నుండి, PCT లో వారధి అనే ప్రోగ్రాం ద్వారా సంస్థ లో benficiary. ఎంతో ప్రతిభ కలిగిన అమ్మాయి, తండ్రి లేకపోవడం వలన తన తల్లి తోనే ఈ పాప ఉండేది. 10 వ తరగతి తరువాత తన తల్లి బాల్య వివాహం చేయడానికి సిద్ధ పడుతోందనే విషయం ఆ పాప ద్వారా తెలిసాక మేము తల్లికి సర్ది చెప్పి, చదువు కొనసాగించాలనే ఉద్దేశ్యంతో ఈ పాపని **JCF – Scholarship** లో భాగం చేసాము. చక్కగా చదువు కొనసాగిస్తోంది

**Reason For Sudden Death:** తను మృతి చెందింది అనే వార్త మాకు కూడా చాలా ఆశ్చర్యానికి గురి చేసింది. గత నాలుగు నెలలలో ఆమెకు రెండు సార్లు ఫోన్ చేసాము. మొదటి సారి చేసినపుడు, ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి అని చెప్పడం తో, అందరితో పాటుగా ఈమెకు కూడా Rs.1000/- సహాయం JCF తరపున అందించడం జరిగింది. తరువాత నెలలో ఫోన్ చేసినపుడు, తను ఎటువంటి ఇబ్బందిని మనతో వ్యక్త పరచలేదు

ప్రాధమికంగా మాకు తెలిసిన అంశం ఏంటంటే, ఆమెకు గత వారం రోజులుగా జ్వరం, కాళ్ళ నొప్పులతో తో బాధపడుతోందని, ఇంట్లో అమ్మ సరిగ్గా పట్టించుకోకపోవడం తో తనంతంటే తనే PHC ( Primary Health Centre) కి వెళ్ళి, covid టెస్ట్ చేయించుకుంది. Negative వచ్చింది, అక్కడి యాజమాన్యం తనకి కొన్ని మందులు ఇచ్చి వాడమన్నారు. తల్లి సరిగ్గా పట్టించుకోకపోవడం వలన తనకి భోజనం లేదు, ఆ community వాళ్ళు పెడితేనే తినాలి అనే ఆచారం వలన, ఎవరైన పెడితే తినడం లేకపోతే తినకుండా ఉండటం చేసేది. ఈ విషయాలు ఆ అమ్మాయి మనకి ఫోన్ చేసి చెప్పక పోవడం వలన , అంతకు ముందే మేము ఫోన్ చేసినపుడు తనకి ఏమి ఇబ్బంది లేదు అని చెప్పడం వలన, ఈ విషయాలేమి మనకి తెలియలేదు. 08-08- 2020 వ తేదిన తను మృతి చెందింది అని తెలిసింది. అయితే ఈమె మృతి వెనకాల చాలా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. Child department వాళ్ళు, లోకల్ లో గల సామజిక కార్యకర్తలు ఈ విషయం పై అసలు కారణాలు వెతకే పనిలో ఉన్నారు. పూర్తి వివరాలు అధికారికంగా తెల్సుకున్న తరువాత update చేయగలము



# Thank You

Team

Padala Charitable Trust

Web: http://padalacharitabletrust.org/

Ph: +91 76800 83399